మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి

సుల్తాన్ బజార్, మార్చి 6 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల దోమలగూడ ప్రాంగణంలో గురువారం మహిళా దినోత్సవం, క్రీడా సాంస్కృతిక పోటీలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, టీజీఓ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదిగినప్పుడే కుటుంబం బలపడుతుందన్నారు. కుటుంబం బలపడితే సమాజం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలపై చైతన్యం పెంచేందుకు జిల్లా స్థాయి క్యాంపులు నిర్వహించాలన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున టీజీఓ మహిళా విభాగానికి క్రీడా సామగ్రి పంపిణీకి కృషి చేస్తానన్నారు. టీజీఓ మహిళా నేతలు డాక్టర్ దీపారెడ్డి, జక్కంపూడి సుజాత, శిరీష నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలలో అన్ని ప్రభుత్వ మహిళా అధికారులు పెద్ద ఎత్తున క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. మహిళా అధికారులు చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల డైరెక్టర్ రామ్‌రెడ్డి, టీజీఓ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహ అధ్యక్ష్యుడు శ్యామ్, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ మల్లేశం, సహదేవ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

• పలుచోట్ల ఘనంగా మహిళా దినోత్సవం

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, తదితరులు

తెలుగుయూనివర్సిటీ : వేడుకల్లో పాల్గొన్న ప్రజారోగ్య అదనపు సంచాలకురాలు శశిశ్రీ తదితరులు

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల సాధనకు కృషి

మహిళల హక్కుల రక్షణకు చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల సాధనకు అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) కృషి చేస్తుందని ఐద్వా సౌత్ జిల్లా కార్యదర్శి పి.శశికళ అన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరబాద్ పార్లమెంట్ పరిధిలోని జంగంమెట్,సైదాబాద్,జియగూడా, గోషామహల్, చార్మినార్,సంతోష్‌నగర్, కార్వాన్ తదితర ప్రాంతాల్లో ర్యాలీలు, సభలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్ల హామీనీ గడువులోగా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

విద్యతోనే మహిళా సాధికారత సాధ్యం

తెలుగు యూనివర్సిటీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో వైద్య,ఆరోగ్య శాఖ, మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పి. మహలమ్మ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ప్రజారోగ్య అధనపు సంచాలకులు కాకుమాను శశిశ్రీ, అసిస్టెంట్ డైరక్టర్ విజయనిర్మల, ఐవీఎఫ్ కేంద్రాల నోడల్ అధికారి డాక్టర్ జానకి,నేషనల్ అథ్లెటిక్ ప్రొస్సెసమ్మ, అసోసియేషన్ కార్యదర్శి రమాదేవి, కోశాధికారి సక్కుబాయి పాల్గొన్నారు. సమాజంలో మహిళా సాధికారత, ప్రాధాన్యత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

ప్రతి మహిళా తన శక్తిని ప్రపంచానికి చాటాలి

తెలుగు యూనివర్సిటీ: ప్రభుత్వ మహిళా పెన్షనర్ల ఫోరమ్ ఛైరపర్సన్ ఆర్. ఉమాదేవి, కన్వీనర్ ఎస్ఎంఎల్ నాగమాంబ ఆధ్వర్యంలో గురువారం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన పలువురు మహిళలకు మహిళా కమిషన్ కమిషనర్ నేరేళ్ల శారద, సాంస్కృతిక సారధి చూర్మన్ జి. వెన్నెల తదితరులు పాల్గొని బహుమతులు అందజేశారు.

13నుంచి 19 వరకు యువజనోత్సవాలు

రవీంద్రభారతి,మార్చి 6 : వరల్డ్ రోటరాక్ట్ డే సందర్భంగా మార్చి 13 నుంచి 19 వరకు తెలుగు రాష్ట్రాల్లో యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రముఖ ఇంద్రజాలికుడు, రోటరీక్లబ్ ఆఫ్ భాగ్యనగర్ యూత్ చైర్మన్ టి.విజయకాంత్ వెల్లడించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. యువతను మాదకద్రవ్యాల నుంచి దూరం చేయడానికి, ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి వరల్డ్ రోటరాక్ట్ డే సందర్భంగా యువతకు అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 13న నిజాం కళాశాలలో యోగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ, జి.సురేందర్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, ఎగ్.బ్యాంకు పౌండర్ వాల్మీకి హరికిషన్, కృష్ణమూర్తి, గోపాల్,షాని తదితరులు పాల్గొన్నారు.

9న విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం స్వర్ణోత్సవం

రవీంద్రభారతి,మార్చి6 : విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం స్వర్ణోత్సవ వేడుకలు ఈ నెల 9న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ కళా మందరింలో ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నామని సభాపతి త్రిమూర్తుల గౌరీశంకర్, ప్రధాన సంచాలకులు కొణ్యాల సదానందం,కోశాధికారి పులిగిల్ల శ్రీనివాసచారి, సంచాకులు చొల్లేటి కృష్ణామాచార్యులు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన్‌చారి, విశిష్ట అతిథులుగా జస్టిస్ చంద్రకుమార్, శివకుమారస్వామి, న్యాయవాదులు, వైద్యులు, ఆధ్యాత్మిక వేత్తలు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కార గ్రహీత కూరెళ్ళ విఠలాచార్యులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ వేలు ఆనందాచార్యులను సత్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణులంతా విచ్చేసి స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న సురేందర్‌రెడ్డి తదితరులు

మెహిదీపట్నం మార్చి 6 : కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు యాద శ్రీనివాస్ గుప్తా కుమార్తె వివాహానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడూరు శ్రీధర్‌సాగర్, సురేందర్‌రెడ్డి, చెన్నబత్తిని లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులకు మాజీ మంత్రి శుభాకాంక్షలు

నూతన వధూవరులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మెహదీపట్నం, మార్చి 6 : కార్వాన్ నియోజకవర్గం జియాగూడకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు యాద శ్రీనివాస్ గుప్తా కుమార్తె రచన వివాహం సతీశ్‌కుమార్‌తో గురువారం రింగ్‌రోడ్డులోని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. వివాహానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జి జీవన్‌సింగ్, నాయకులుశేఖర్‌రెడ్డి, శ్రీధర్‌సాగర్‌తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కుట్రలతో మంద కృష్ణ వర్గీకరణను ఆపుతున్నారు..

రవీంద్రభారతి,మార్చి 6 : ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని 30ఏండ్లుగా తానే చేస్తున్నానని చెప్పుకుంటూ.. రెండోవైపు వర్గీకరణపైన సీఎం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే తట్టుకోలేక ఆ క్రెడిట్ తనకు రాదని మంద కృష్ణ మాదిగ ఇప్పుడు నేతకాని కులస్తులపైన తుపాకి పెట్టి మాదిగ జాతిని కాల్చుతున్నాడని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఆరోపించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అంబేద్కర్ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు రాపోలు రాములు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఇన్‌చార్జి నందు నరసింహారావు, ఎన్‌డీఎస్ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బాబురావుతో కలిసి పిడమర్తి రవి మీడియాతో మాట్లాడారు. మందకృష్ణ మాదిగకు వర్గీకరణ ఇష్టం లేదని అందుకే వివిధ కుల సంఘాలతో రిప్రజెంటేషన్లు ఇప్పించుకుంటూ వర్గీకరణ ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కాబోతుందని ఆయన స్పష్టం చేశారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహాను నేతకాని వెంకటేశ్ దూషించడం మానుకోకుంటే తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. వర్గీకరణ చట్టమైన తరువాత తెలంగాణ వ్యాప్తంగా మాదిగల కృతజ్ఞత యాత్ర చేస్తామని వెల్లడించారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని
మార్చి 26న ఢిల్లీలో ధూంధాం

రవీంద్రభారతి, మార్చి 6 : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని పార్లమెంట్‌లో కొట్లాడుతానని ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు.గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డా. జెర్రిపోతుల పరశురామ్ అధ్యక్షతన, సీపీఎస్ ఎస్ జాతీయ సలహాదారుడు ఆళ్ల రామకృష్ణ, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్నతో కలిసి ఎంపీ ఆర్.కృష్ణయ్య వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ కృషివల్లనే జర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు జరిగింద న్నారు. ఆయన ఫొటో కరెన్సీ నోట్లమీద ముద్రించాలని పార్లమెంట్‌లో కొట్లాడుతానని ఎంపీ వెల్లడించారు. సిపిఐఎస్ ఎస్‌జాతీయ సలహాదారుడు ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్ర త్యాగాలను నేటి పాలకులు కనుమరుగు చేస్తున్నారన్నారు. మార్చి 26 ఢిల్లీలో వందలాది మంది దండో రా కళాకారులతో ధూంధాం నిర్వహిస్తామని తెలిపారు. కవులు,కళాకారులు,అంబేద్కర్‌వాదులు పాల్గొనాలని పరశురామ్ తెలిపారు.

బీఆర్ఎస్ నేత అన్నదానం

మెహిదీపట్నం, మార్చి 6 : బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ తన సతీమణి సీహెచ్ అనుపమగౌడ్ రెండో వర్ధంతి సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మ చేయూత ఫౌండేషన్‌లో అనాథలు, వికలాంగులకు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు.

ఇఫ్తార్ విందులు.. పాల్గొన్న ఎమ్మెల్యేలు

మెహిదీపట్నం మార్చి 6 : కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో గురువారం రాత్రి ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండీ నసిరుద్దీన్, హరుణ్‌ఫర్హాన్, ఆమీర్, వజీఉజ్జమ సిద్దికి, సలాంకాలేది పాల్గొన్నారు.

అహ్మద్ నగర్‌లో..

నాంపల్లి నియోజకవర్గ అహ్మద్నగర్ డివిజన్ ఫస్ట్ ఆనర్స్‌లో గురువారం రాత్రి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఎమ్మెల్యే మహమ్మద్ మజీద్ హుస్సేన్. ఎంఐఎం నాయకులు సర్ఫరాజ్‌సిద్దికి హుస్సేన్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారులు.. తల్లిదండ్రులకు అప్పగింత

మెహిదీపట్నం మార్చి 6 : ఆడుకుంటూ ఇంట్లోంచి వెళ్లిన మూడేండ్ల బాలుడు, రెండు సంవత్సరాల బాలికను గురువారం రాత్రి హుమ్యాయన్‌నగర్ పోలీసులు గంట లోపు వెతికి పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్సై దీక్షిత్‌రెడ్డి తెలిపిన ప్రకారం. హుమాయున్‌నగర్ తాజ్‌మాన్షన్ ఏరియాలో నివసించే మూడు సంవత్సరాల అబ్దుల్ ఫర్దిన్ ఖాన్, రెండు సంవత్సరాల సారా బేగం బయటకు వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత గమనించిన తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతుకుతూ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఎస్సై దీక్షిత్‌రెడ్డి సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలు జల్లెడ పట్టి పిల్లలు మెహదీపట్నం ఎస్‌బీ కాలనీలో ఉన్నట్టు గుర్తించారు. వెంటనే పిల్లలను పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఐదంతస్తుల భవనంపై నుంచి పడి వాచ్‌మన్ మృతి

మెహదీపట్నం, మార్చి 6 : ఐదంతస్తుల భవనంపై నుంచి కిందపడి వాచ్‌మెన్ మృతి చెందిన సంఘటన హుమాయున్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. హుమాయున్‌నగర్ జహరా మసీద్ సమీపంలో కబీర్ క్లాసిక్ పేరుతో ఓ ఐదంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో నేపాల్‌కు చెందిన రానా బహదూర్ వాచ్‌మెన్‌గా పని వేస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున భవనం ఐదో అంతస్తుపై నుంచి ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. తీవ్ర గాయాలకు గురైన రానా బహదూర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ఆకట్టుకుంటున్న చతుర్ వింశతి ఫొటో ఎగ్జిబిషన్

సుల్తాన్ బజార్,మార్చి 6 : మాసబ్ ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌విశ్వవిద్యాలయం లోని కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఫొటోగ్రఫీ విభాగం ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న చతుర్ వింశతి క్రాఫ్ట్స్ –2025 ఫొటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటున్నది. ప్రస్తుతం ఫొటోగ్రఫీ చదువుతున్న విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు తమ కెమెరాల్లో బంధించిన చిత్రాలను ప్రదర్శనలో ఉంచారు. జేఎన్ఏ ఎఫ్ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి గంగాధర్, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. మధుకర్, ఇండియన్ సొసైటీ ఆఫ్ సినిమాటోగ్రాఫర్స్ సభ్యులు కేకే సెంథిల్‌కుమార్, సీనియర్ సినిమాటోగ్రాఫర్ ఎంవీ రఘు, సినిమాటోగ్రాఫర్ విందా, డైరెక్టర్ వీర శంకర్, సీఎఫ్ఏ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆనందరావు, ఏఆర్ కమల్‌రాయ్, విద్యార్థులు పాల్గొన్నారు. శుక్రవారం ఎగ్జిబిషన్ ముగుస్తుందన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

• మంత్రి పొన్నం ప్రభాకర్

అంబర్‌పేట, మార్చి6 : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలంగాణ అభివృద్ధికి సహకరించకపోగా, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత రెండు పర్యాయాలు బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించలేదన్నారు. వరదలు వచ్చినప్పుడు సహకరించలేదని ఆరోపించారు. గురువారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మంత్రి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి మీడియాతో మట్లాడారు. ఫెడరల్ సిస్టంలో గత పదేండ్లు ప్రభుత్వాలు అడగలేదని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు అందరం అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలిసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి అన్యాయం చేసే పరిస్థితి తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తిప్పికొడుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామన్నారు.

అనుదీప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

మెహిదీపట్నం, మార్చి 6 : గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అనుదీప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెన్ ప్యాక్, టీంలీజ్ కంపెనీలు సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించాయి. కళాశాల ప్రధానాచార్యులు టీ. శ్రీలక్ష్మీ మేళాను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ మేనేజర్ లకావత్ సాగర్, అనుదీప్ ఫౌండేషన్ నుంచి శ్రీకాంత్, జెన్‌ప్యాక్ నుంచి శివ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హుమేరా సయీద్,విద్యార్థులు పాల్గొన్నారు. కాగా జాబ్‌మేళాలో సుమారు 40 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

మాసబ్‌ట్యాంక్‌లో..

నాంపల్లి నియోజకవర్గం మాసబ్ ట్యాంక్‌లోని ఖాజా మెన్షన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మహమ్మద్ మాజిద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేశారు. ఎంఐఎం నాయకులు ముక్రం అలీ సిద్దికి, సర్ఫరాజ్ సిద్దికి తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

• పాల్గొన్నమంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వీహెచ్

బాగ్‌అంబర్‌పేటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ హనుమంతరావు, రోహిన్‌రెడ్డి తదితరులు

అంబర్‌పేట, మార్చి 6 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ.1.75 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను గురువారం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాజీ ఎంపీ వీ.హనుమంతరావు, రోహిన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా డివిజన్‌లోని ప్రభుత్వ దవాఖాన ఎదురు గల్లీలో సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. స్పెషల్ డెవలప్‌మెంట్ బడ్జెట్ నుంచి ఈ పనులకు నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా డీసీసీ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, టీపీసీసీ కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీధర్‌గౌడ్, కోటం అనిల్, రావుల సుధాకర్, చెంగలి సుధాకర్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.97 లక్షలతో నల్లకుంటలో...

నల్లకుంట డివిజన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.97 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను మాజీ ఎంపీ వి.హనుమంతరావు, రోహిన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీదేవీరమేశ్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. సంజయ్‌గాంధీనగర్‌లో గ్రౌండ్ ప్లస్ ఫస్ట్ ఫ్లోర్ కమ్యూనిటీహాల్, తిలక్‌నగర్ లైబ్రరీ పైన మరో అంతస్తు, మయూరి లేన్‌లో సీసీ రోడ్డు పనులను చేపట్టనున్నారు.

కాచిగూడ డివిజన్‌లో...

కాచిగూడ : అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం కాచిగూడలో రూ.21 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు, రూ. 20.25 లక్షలతో కుత్బిగూడలో సీసీ రోడ్డు పనులు, రూ.9.75 లక్షలతో నారాయణగూడలోని రెడ్డి మహిళా హాస్టల్ లైన్‌లో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మాజీ ఎంపీ హనుమంతరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రోహిన్‌రెడ్డి, మాజీ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబుతో కలిసి మంత్రి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి, పులి జగన్, ఏఐసీసీ నాయకుడు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, గరిగంటి రమేశ్, విజితారెడ్డి, రోహిత్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని మంత్రి క్షమాపణ చెప్పాలి: బీఆర్ఎస్


అంబర్‌పేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు సిద్ధార్థ్ ముదిరాజ్

గోల్నాక, మార్చి 6: స్థానిక ఎమ్మెల్యేను పిలవకుండా అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ఎలా ప్రారంభిస్తారని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ మండిపడ్డారు. నియోజకవర్గంలో ప్రొటోకాల్ పాటించకుండా తమ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను అవమానపరిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం అంబర్‌పేట నియోజకవర్గం బాగ్‌అంబర్ పేటలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు చేశారు. ఈ విషయమై అంబర్‌పేట న్యూపటేల్ నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. నియోజకవర్గంలో జరుగుతున్న పలు ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించకపోవడంపై గతంలోనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శాసనసభలో ప్రశ్నించారని గుర్తు చేశారు. అయినా కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి నోచుకోని అంబర్ పేట నియోజకవర్గం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం 5 ఏండ్లలోనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ రూ.కోట్లాది వ్యయంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. ప్రొటోకాల్ పాటించకుండా అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం వెంటనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం డీఈఓలకు 22 వేల వేతనం చెల్లించాలి


కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సుల్తాన్ బజార్, మార్చి 6 : నేషనల్ హెల్త్ మిషన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 22,750 వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ,ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్‌ఖన్నా డిమాండ్ చేశారు. గురువారం కోఠిలోని నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ ప్రధాన కార్యాలయం వద్ద ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో ఆల్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ గా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తక్కువ జీతాలు చెల్లించటం అన్యాయమన్నారు. జీవో నంబర్ 60 ప్రకారం 22,750 రూపాయల వేతనం అందంచాలన్నారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ ఆర్‌వీ.కర్ణన్‌ని కలిసి ఉద్యోగుల సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం నాయకులు రాఘవేంద్ర, అఖిల్‌గౌడ్, స్వాతి, ప్రవీణ్, శ్రీదేవి, సౌజన్య, శ్రీకాంత్, ఇమ్రాన్, సౌమిత్రి, ప్రవీణ, సిద్దు, గౌతమి, సునీత, నాగార్జున, రాజశేఖర్, అనిత కళ్యాణి పాల్గొన్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వరా!

ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్

కాచిగూడ, మార్చి 6: స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా కాచిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించడం సిగ్గుచేటను కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్‌కు సమాచారం లేకుండా కాంగ్రెస్ నాయకులతో కలిసి అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించడాన్ని వ్యతిరేకిస్తూ హాక భవన్‌లో ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేశారు. వారి వెంట సుభాశ్‌పటేల్, ప్రశాంత జోషి, కృష్ణకుమార్, సాగర్, లక్ష్మణ్, అరవింద్, వాసు, భీమ్‌రాజ్, సంతోష్, లావణ్య,రూప పాల్గొన్నారు.

577 జీవోతో అర్చక ఉద్యోగులకు మేలు

సుల్తాన్ బజార్,మార్చి 6 : అడిక్‌మెట్ వీరాంజనేయ స్వామి దేవస్థాన అర్చకులు తూప్రాణి లక్షణాచార్యులు వివాహానికి దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, రీజినల్ జాయింట్ కమిషనర్, దేవదాయశాఖ ఇన్‌చార్జి రామకృష్ణారావు విచ్చేసి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ.. 2017లో విడుదలైన జీవో 577 ఆలయ అర్చక, ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం అడిషనల్ కమిషనర్, రీజినల్ జాయింట్ డైరెక్టర్లు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రధానార్చకులు కొడకండ్ల శ్రీధర్ ఆచార్యులు, కార్య నిర్వహణ అధికారి పి.లక్ష్మారెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పి. ప్రభాకర్ రావు, జేఏసీ కన్వీనర్ రవీంద్రాచార్యులు కన్వీనర్, అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ, గ్రేటర్ అధ్యక్షుడు బండారి జగపతి తదితరులు పాల్గొన్నారు.